

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

బుధవారం 29 అక్టోబర్ 2025 పేజీలు 8


# తిరుమలగిరిలో శిశు విక్రయం



- రూ.3 లక్షలకు విక్రయించిన తల్లిదండ్రులు
- కేసు నమోదు చేసిన పోలీసులు
- శిశువును తీసుకొచ్చే ప్రయత్నంలో అధికారులు
- జిల్లాలో సంచలనంగా మారిన శిశువిక్రయం

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**
జిల్లాలోని తిరుమలగిరి (సాగర్)కు చెందిన కోర్ర బాబు పార్వతీ దంపతుల మూడవ కూతురును రూ.3 లక్షల రూపాయలకు విక్రయించడంతో జిల్లాలో సంచలనంగా మారింది. కన్నవారే శిశువును విక్రయానికి పెట్టడంతో కుటుంబసభ్యులు బయటపెట్టడంతో విషయం ఆలస్యంగా ఎలుగులోకి వచ్చింది. తండాలలో గిరిజనులకు ఉపాధిపనులు లేకపోవడం అధికసంతానమని పోషించ లేని పరిస్థితిలో శిశువును అంగట్లో సరుకుగా విక్రయించారు. ఈ దంపతులకు మొదట ఒక కుమారుడు జన్మించి అనారోగ్య కారణంతో మృతి చెందాడు. అనంతరం వరుసగా ఇద్దరు కుమార్తెలు కావడం, ఈనెల 10వ తారీఖున హాలియలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో పార్వతి ఆడపిల్లకు జన్మనిచ్చింది. దీంతో బాబు పార్వతీలు ముగ్గురు ఆడపిల్లలను సాకడం ఇబ్బందిగా ఉందని భావించి ఖ్యఇరువురు నెలలోపు శిశువును విక్రయించాలని నిర్ణయించుకున్నారు. పెద్దవూర మండలం ఊరబావి తండాకు చెందిన పార్వతితో బాబుకు 10 ఏళ్ల క్రితం వివాహం అయింది. వీరికి ఇద్దరు కూతుర్లు ఒకరు ఏడు సంవత్సరాలు, ఒకరికి ఆరు సంవత్సరాలు ఉన్నాయి. అయితే పార్వతి తల్లిదండ్రుల, మధ్యవర్తుల సహ కారంతో ఆంధ్రప్రదేశ్ ఏలూరుకు చెందిన దంపతులకు 3 లక్షల రూపాయలకు విక్రయించినట్లు పోలీసులు, ఐసిడిఎస్ సిబ్బంది పేర్కొంటున్నారు. కోర్ర బాబు తన చిన్న కూతురును అమ్మేందుకు ఫోన్లో సంభాషిస్తుండగా పెద్ద కూతురు చెల్లెను అమ్మ వద్దంటూ తండ్రిని వేడుకుంది. అయినప్పటికీ విక్రయించాలని దంపతులు నిర్ణయించుకున్నారు. ఈ ఇద్దరు కుమార్తెలు తన నాయనమ్మకు ఫోన్‌లోజరిగిన సంభాషణ విషయం తెలియజేయడంతో ఆమె తన పెద్ద కుమారుడు నరేష్ కు శిశువు విక్రయం గురించి తెలియజేసింది. తానైనా తన అన్న కూతుర్ని పెంచుకుంటానని అన్నా ఆయన బాబు కు ఫోన్ చేయగా స్పందించలేదు ఈ విషయమై నరేష్ స్నేహితులకు చెప్పగా అసలు విషయం వెలుగు చూసింది. కొర్ర బాబు పార్వతీలు గత కొన్ని సంవత్సరాలుగా తిరుమలగిరి మండలంలోని ఎల్లాపురం తండాను వదిలి నల్గొండ జిల్లా కేంద్రంలో జీవనం కొనసాగిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలను పెంచి పోషించడం భారమని భావించి ఇటీవల జన్మించిన ఆడశిశువునువిక్రయించేందుకు నిర్ణయించుకొని రూ.3 లక్షలకు విక్రయించినట్లు సమాచారం. జిల్లాలో అనేక తండాల్లో గిరిజనులు గతంలో కూడా విక్రయాలు జరుప గా ఐసిడిఎస్ అధికారులు పోలీస్ సిబ్బంది అడ్డుకొని వారికి కౌన్సిలింగ్ నిర్వహించి ప్రభుత్వం తరఫున ఉపాధి కల్పించారు. ప్రస్తుతం తండాలలో గిరిజనులు గ్రామాలలో పనులు లేక పట్టణాలకు వలసలు పోతున్నారు ప్రభుత్వం స్పందించి గిరిజనులకు ఉపాధికల్పించి విక్రయాలను అరికట్టాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.




# కేజీబీవీల్లో పారదర్శకతకు పెద్దపీట

- స్పర్శ సమగ్ర శిక్ష 3.0 కార్యక్రమం అమలు
- ఆన్‌లైన్ చెల్లింపులు.. తప్పనున్న ఇబ్బందులు
- మాన్యువల్ సిస్టం విధానం తొలగింపు
- హాస్టల్ మేనేజ్‌మెంట్ సిస్టం అమలుకు శ్రీకారం
- సిబ్బందికి విధివిధానాలపై హైదరాబాద్‌లో పూర్తయిన శిక్షణ

**మేజర్ న్యూస్, నల్లగొండ ప్రతినిధి**
కస్తూర్బాగాంధీ బాలికాల విద్యాలయాల్లో (కేజీబీవీ)ల్లో పలు రకాల బిల్లుల చెల్లింపుల్లో పారదర్శకతకు పెద్దపీట వేయాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం స్పర్శ సమగ్ర శిక్ష 3.0 కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఇందులో భాగంగా గతంలో మాన్యువల్ సిస్టం విధానాన్ని తొలగించి హాస్టల్ మేనేజ్‌మెంట్ సిస్టం (హెచ్ఎంఎస్) అమలుకు శ్రీకారం చుట్టింది. ఈకార్యక్రమంలో భాగంగా అన్నిరకాల బిల్లులు ఆన్‌లైన్‌లో చెల్లించనుంది. ఇప్పటికే కేజీబీవీలో పని చేస్తున్న సిబ్బందికి విధివిధానాలపై హైదరాబాద్‌లో శిక్షణ ఇచ్చారు. జిల్లాలో 27 పాఠశాలలు, 24 ఇంటర్ కళాశాలు కేజీబీవీలు, 7592 మంది విద్యార్థులున్నారు.

**మెరుగవనున్న సేవలు:**
కస్తూర్బాల్లో చదువుకునే విద్యార్థినులకు విద్య, వసతి, భోజన సౌకర్యాలతో పాటు వృత్తిపరమైన శిక్షణ అందించి వారి ఉన్నత భవిష్యత్తుకు దోహదం చేస్తున్నాయి. వీటిలో ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు తరగతులు నిర్వ హిస్తున్నారు. డైట్ బిల్లులు, నాన్ డైట్ బిల్లులను ఆన్‌లైన్‌లో చేయడం వల్ల విద్యార్థినులకు కాస్మోటిక్ ఛార్జీలు సకాలంలో అందుతాయి. వీటితో పాటు పౌష్టికాహారంలో నాణ్యత పెరుగుతుంది. పాలు, కూరగాయలకు సంబంధించిన బిల్లులు ప్రతినెలా ఎస్వోలు డీఈవో కార్యాలయంలో మాన్యువల్‌గా సమర్పించిన వెంటనే నేరుగా గుత్తేదారుల ఖాతాల్లో జమ కానున్నాయి. ఇప్పటికే ఈ విధానం పీఎంశ్రీ పాఠశాలల్లో విజయవంతంగా అమలవుతుండడంతో త్వరలో కేజీబీవీల్లో కూడా ప్రారంభించనున్నారు.

**జాప్యం లేకుండా:**
ఈ విధానం ద్వారా నెలవారీగా విద్యార్థులకు అయ్యే ఖర్చును నేరుగా సంబంధిత కేజీబీవీ ఖాతాల్లో జమ కానున్నాయి. ఇప్పటి వరకు సకాలంలో బిల్లులు రాకపోవడంతో ఆ పాఠశాలల ప్రత్యేకాధికారులు (ఎస్వో) అప్పు చేసి విద్యాలయాలను నెట్టుకొచ్చేవారు. దీనివల్ల విద్యార్థినులకు పౌష్టికాహారం అందడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఈసమస్యను అధిగమించేందుకు హెచ్ఎంఎస్ కార్యకమాన్ని అమలుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

(మిగితా వార్త 2వ పేజీలో)

# రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు పోకుండా చూడాలి

**ప్రయాణ సమయంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలి**
**వాహనాలపై నిలబడి ప్రయాణం చేయడం ప్రమాదం**
**సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, వ్యాపారులు ముందుకు రావాలి**
**నెలవారీ సమీక్షా సమావేశంలో ఎస్పీ నరసింహా**




**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:**
. రహదారులపై ప్రయాణం చేసేప్పుడు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారుల నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించి గత నెలలో జరిగిన నేరాల స్థితిగతులను సమీక్షించారు. అనంతరం కేసు దస్త్రాలను పరిశీలించి సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు. నేరనిరూపణలో సిబ్బంది సాంకేతిక సామర్థ్యం కలిగి ఉండాలి, పిర్యాదులపై త్వరగా స్పందించి సంఘటనా స్థలానికి త్వరగా చేసుకోవాలి, రాత్రిళ్ళు పెట్రోలింగ్ పటిష్టంగా ఉండాలన్నారు. కేసులు పెండింగ్ లేకుండా వేగంగా దర్యాప్తు చేయాలి, కేసుల్లో నేరస్తులకు త్వరగా శిక్షలు పడేలా పని చేయాలని తెలిపారు , పోక్సో కేసుల్లో, మహి ళా సంభంద కేసుల్లో వేగంగా దర్యాప్తు చేసి కోర్టులతో సమన్వయంగా పని చేసి నేరస్తులకు శిక్షలు పడేలా కృషి చేయాలన్నారు పోలీసు పని విభాగాల్లో సమర్థవంతంగా పని చేయాలి, పోలీసు వేగవంతమైన సేవలు అందించినప్పుడే ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని అన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదంలో ఒక్క ప్రాణం కూడా పోకుండా సిబ్బంది పని చేయాలని ఈ సందర్భంగా దిశా నిర్దేశం చేశారు. నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ వాహన దారులను ప్రజలను (మిగితా వార్త 2వ పేజీలో)

# ప్రభుత్వ కార్యాలయాల్లో సుపరిపాలన అందించాలి : జిల్లా కలెక్టర్



**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్**
ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ప్రజలకు సుపరిపాలన అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు సరైన రీతిలో ప్రజలకు చేరే విధంగా అధికారులు పారదర్శకతతో, బాధ్యతగా విధులు నిర్వహించి నియమ నిబంధనలు పాటిస్తూ అర్హులైన వారిని మాత్రమే గుర్తించాలని కలెక్టర్‌సూచించారు. విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ క్షేత్రస్థాయిలో అధికారులు విధి నిర్వహణలో ఏమైనా తప్పు చేసిన, లబ్ధిదారుల ఎంపికలో ఏమైనా అవకతవకలు జరిగిన లోతుగా ( మిగితా వార్త 2వ పేజీలో)

# వరి ధాన్యం తడవకుండా ముందుగాచర్యలు తీసుకోవాలి

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్‌:**

వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ధాన్యం కుప్పలవైపు వర్షపు నీరురాకుండా కాలువలు తీసి నీటిని మళ్లించాలని అన్నారు. ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పి ఉంచాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని చెప్పారు. మంగళవారం ఆమె కట్టంగూరుమండలం, ఐటిపాముల, కట్టంగూరు, రెడ్డి కాలనీలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తేమశాతం సరిగా ఉంటే తాలు, తరుగు వంటివి లేకుండా ఉంటే తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఆదేశించారు.ఎక్కడైనా హమాలీల కొరత ఉంటే ఎక్కువ మందిని ఏర్పాటు చేసి వెంటనే ధాన్యం మిల్లులకు వెళ్లేలా చూడాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితులలో కొనుగోలుకేంద్రాలలో ఉన్న దాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పారు. మొంతా తుఫాన్ దృష్ట్యా రైతులు వర్షాలు తగ్గే వరకు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురావద్దని విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా



మిల్లర్లు, లేదా లారీల సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ , డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డి సి ఓ పత్యా నాయక్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ , నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, తదితరులు ఉన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం..

**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్‌:**

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రైవేట్ ఆస్పత్రులలో పలు వ్యాధులతో చికిత్స పొందిన సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన వారికి 18లక్షల రూపాయిలు విలువగల 35 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది అభాగ్యులు సకాలంలో చికిత్స పొందలేక ప్రైవేట్ ఆస్పత్రిలలో అప్పులు చేసి,ఖర్చు పెట్టుకున్న బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా ఉందని ఆయన అన్నారు.పేదలకు ఖరీదైన శస్త్ర చికిత్సలను అందించడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేదలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందన్నారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రజా ప్రభుత్వం హయాంలో ఆరోగ్య శ్రీ పరిమితిని పది లక్షలకు పెంచారని తెలిపారు. సూర్యాపేట నియోజకవర్గంలో 200లకు పైగా ఎల్ఓసి లను సహాయ నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సహాయ నిధులు మంజూరు చేపించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నల్గొండ



పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, కోతి గోపాల్ రెడ్డి, చింతమల్ల రమేష్, తూముల సురేష్, ధరావత్ వీరన్న నాయక్, నాగుల వాసు,అబ్దుల్ రహీం, అనంతుల యాదగిరి,సిద్ధిక్, రావుల రాంబాబు, సాయి నేత, ఆలేటి మాణిక్యం,లక్ష్మీ మకట్ లాల్, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయడం అత్యంత మహత్తరమైన సేవ

## - ఏసీపీ పట్టోళ్ల మధుసూదన్ రెడ్డి

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**

రక్తదానం చేయడం అత్యంత మహత్తరమైన సేవ అని ఏసిపి పట్టోళ్ళ మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని గట్టు శ్రీ రాములు వివాహ వేడుకల మందిరంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏసీపీ మధుసూదన్ రెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతు.. రక్తదానం చేయడం అత్యంత మహత్తరమైన సేవ. ఒక్క యూనిట్ రక్తంతో ముగ్గురు ప్రాణలు రక్షించగలమని సత్యాన్ని మనమందరం గుర్తుంచుకోవాలని అన్నారు. పోలీస్ అమరవీరుల స్మారక వారోత్సవాలు సందర్భంలో ఇలాంటి రక్తదాన శిబిరాలు నిర్వహించడం ద్వారా సమాజానికి సేవ చేయడమే కాకుండా అమరవీరూల త్యాగాలను స్మరించడం అన్నది కూడా మన బాధ్యతని అన్నారు.పోలీస్ సిబ్బందితో పాటు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనడం అభినందనీయమని అన్నారు. ప్రజలందరూ తరచూ రక్తదానం చేయాలని అది మనిషి చేయగల అత్యుత్తమ సేవలో



ఒకటనిఏసీపీ మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐ జి మన్మథ కుమార్,లయన్స్ క్లబ్ ఆఫ్ సేవ అధ్యక్షుడు తిరందాసు జగన్నాథ్,ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా,జోనల్ చైర్మన్ పోలోజు శ్రీనివాస చారి, సిలివేరు మంగయ్య, గోశిక కరుణాకర్, మొగుదాల రమేష్, ఉప్పు ఆంజనేయులు, కాసుల వెంక˘టేశం, వేముల నరసింహ, దాచేపల్లి శ్రీనివాస్, కామిశెట్టి చంద్రశేఖర్, పోలోజు రాజు, సురోజు సత్యనారాయణ చారి, చింతల ప్రభాకర్ రెడ్డి, సంపూర్ణ చారి పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 2కె రన్ నిర్వహించిన ఎస్సై యుగేందర్ గౌడ్

**వలిగొండ, మేజర్ న్యూస్‌:**

మండల కేంద్రంలో పోలీసుల అమరవీరుల దినోత్సవం లో భాగంగా మంగళవారం స్థానిక ఎస్సై వియుగేందర్‌గౌడ్ స్థానిక ప్రజలతో , హైస్కూల్ మార్నింగ్ వాకర్స్ తో కలిసి అంబేద్కర్ చౌరస్తా నుండి లోతుకుంట గ్రామం వరకు 2కె రన్ నిర్వహించి అనంతరం పోలీసులు అమరవీరులకు నివాళులు అర్పించి వారిని స్మరించుకున్నారు ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీల్లో పారదర్శకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

**త్వరలో అందుబాటులోకి రానుంది : అరుంధతి జీసీడీవో..**

బిల్లులను ఆన్‌లైన్ ద్వారా చెల్లించేందుకు కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా సిబ్బందికి శిక్షణ కార్యక్రమం పూర్తి కావడంతో త్వరలో ఈ విధానం అందుబాటులోకి రానుంది. దీంతో రోజువారీ ఖర్చులు ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నారు. తద్వారా వెంటనే బిల్లులు వచ్చే అవకాశం ఉంటుంది.

## రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు పోకుండా చూడాలి

(మొదటి పేజీ తరువాయి)

రోడ్డు భద్రత పట్ల అప్రమత్తం చేయాలని సూచించారు. నేరాల నివారణలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ఎక్కువ మొత్తంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసేలా ప్రజలను, వ్యాపారులను ప్రోత్సహించాలి అని తెలిపారు ప్రయాణ సమయంలో ప్రజలు వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ప్రమాదాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వాహనాలపై నిలబడి ప్రయాణం, ఎక్కువ మంది ప్రయాణం చేయడం ప్రమాదమని గుర్తు చేశారు. అసాంఘిక కార్యకలాపాలకు అక్రమ రవాణాలకు పాల్పడితే అలాంటి వారిని ఉపేక్షించమని హెచ్చరించారు.

**పని విభాగాల నిర్వహణలో అధికారులకు రివార్డ్స్..**

స్టేషన్ హౌస్ ఆఫీసర్ పని విభాగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ గత నెలలో కేసుల దర్యాప్తు, ఇన్వెస్టిగేషన్ లో బాగా పని చేసిన కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ శివ శంకర్ ను, సూర్యాపేట టూ టౌన్ ఎస్సై శివతేజ ను, అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ లను ఎస్పి గారు అభినందించి రివార్డ్ అనించారు.

**పోలీసు వాహనాలనాణ్యతను, కండిషన్ ను తనిఖీ చేసిన ఎస్పి..**

బాధితులకు వేగవంతంగా పోలీసు సేవలు అందించడంలో పోలీసు వాహనాలు కీలకం అని ఎస్పి తెలిపారు , పోలీసు వాహనాలను తనిఖీ చేశారు. ప్రజలకు సేవలు అందించే అవహనాలు పూర్తి కండిషన్ లో ఉండాలని వాటిని ఎక్కువ కాలం ఉపయోగించాలి కాబట్టి ఎప్పటికప్పుడు నాణ్యత పరిశీలించుకోవాలి, సర్వీసింగ్ చేయించాలని డ్రైవర్లకు సూచించారు. పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేయాలని పోలీస్ మోటార్ ట్రాన్స్పోర్ట్ అధికారిని ఎస్పి ఆదేశించారు.ఈ సమావేశం లో జిల్లా అడ్మిన్ అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్, డిసిఆర్బి డిఎస్పి రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, ఇన్స్పెక్టర్లు శివశంకర్, ప్రతాప్ లింగం, రామకృష్ణా రెడ్డి, చరమందరాజు, నాగేశ్వరరావు, నరసింహారావు, రాజశేఖర్, వెంకటయ్య, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఎస్ఐలు ఐటి కోర్ సిబ్బంది, డిసిఆర్బి సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో సుపరిపాలన అందించాలి : జిల్లా కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

విచారించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అధికారులు భాద్యతతో నిజాయితీగా,నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మంచిగా సేవ చేయాలని కోరారు.విజిలెన్స్ అవగాహన వారోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు నిర్వహించబడుతుందని తెలిపారు.విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ టో ల్ ఫ్రీ నెంబర్ 14432 గురించి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. అనంతరం విజిలెన్స్ పోస్టర్ ను ఆవిష్కరించి అధికారులచే ప్రతిజ్ఞ చేపించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామరావు, విజిలెన్స్ అధికారులు దశరథ,రాంబాబు, జిల్లా అధికారులు హాజరైనారు.

## సీఎంకు వివాహ ఆహ్వాన పత్రికను అందజేసిన ఎమ్మెల్యే కుంభం

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్‌:**



భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తమ కుటుంబ సమేతంగా మంగళవారం హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తన కుమారుడు శ్రీరామ్ రెడ్డి వివాహానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రిక నుఅందజేశారు వచ్చేనెల 7న హైదరాబాద్ హైటెక్స్ లో జరిగే వివాహానికి తప్పకుండా హాజరు కావాలని పత్రికను అందజేశారు ఈ కార్యక్రమంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కూడా ఉన్నారు.

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

ఆలేరు, మేజర్ న్యూస్ః



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక గ్రామంలోని శ్రీ లక్ష్మీ వీరనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో కార్తీకమాసం సందర్భంగా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.వేద పండితులు పాండురంగ శాస్త్రి,సుబ్రహ్మణ్య శాస్త్రి ఆధ్వర్యంలో వ్రతాలు సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిద్ధాంతి సుబ్రహ్మణ్య శాస్త్రి మాట్లాడుతూ ఈ వ్రతం ఆచరించడం ద్వారా కుటుంబ సౌఖ్యం, ఆర్థిక సుభిక్షత లభిస్తాయి అని వివరించారు.భక్తులు ప్రసన్న, పెద్ద లక్ష్మి మాట్లాడుతూ సామూహికంగా సత్యనారాయణ వ్రతాన్ని ఆచరించడం ఎంతో ఆనందంగా ఉంది.గ్రామంలో పంటలు పుష్కలంగా పండాలని,అందరి ఇళ్లలో సంతోషం నెలకొనాలని మనసారా కోరుకుంటున్నాం అన్నారు.ఈ కార్యక్ర మంలో కవిత,శిరీష,లావణ్య,లలిత,సుమ,అరుణ, చండీశ్వర్,శ్రీనివాస్,నర్సింలు భక్తులు పాల్గొని భక్తి శ్రద్ధలతో వ్రతాన్ని నిర్విఘ్నంగా పూర్తి చేశారు.అనంతరం భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

## రాజ్యాంగం కల్పించిన ఉపాధి హక్కును కాలరాస్తున్న పాలకులపై ఉద్యమిస్తాం

### కార్పొరేట్ లకు దేశ సంపదను దోచి పెట్టిన చరిత్ర మోడీ ప్రభుత్వానిదే

### ఎల్ఐసి సొమ్మును అదానీకి ధారాదత్తం చేసిన బీజేపీ

### ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర

భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః




భారత రాజ్యాంగం కల్పించిన ఉద్యోగ,ఉపాధి హక్కును కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర పాలకులపై ఉద్యమించాలని,కార్పొరేట్ లకు దేశ సంపదను దోచి పెట్టిన చరిత్ర మోడీ ప్రభుత్వానిదేనని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర అన్నారు.ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కౌన్సిల్ సమావేశం భువనగిరి లోని కార్యాలయంలో జరిగింది.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్రలి మాట్లాడుతూ ఎల్ఐసి సొమ్మును ఆదానికి ధారాదత్తం చేసిన బీజేపీ విధానాలు దేశానికి ప్రమాదకరమని వారు ఆరోపించారు. పేద ప్రజలు ఎల్ఐసికి రూ. 33వేల కోట్ల రూపాయల డిపాజిట్ చేస్తే అదానీ కంపెనీ సంక్షోభంలో ఉన్నదని వారిని ఆదుకోవడం కోసం ఎల్ఐసి వద్ద వేల కోట్ల పేద ప్రజల డబ్బులు అదానీ కంపెనీకి ఇవ్వడం మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానం అర్థం అవుతుందని అన్నారు. ప్రధాని మోడీ పరిపాలనతో దేశం తిరోగమనానికి వెళ్లిందని, కేవలం ప్రసంగాలు, మాటలు తప్పితే ప్రజలకు చేసేందేమీ లేదని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్రమోదీ ప్రభుత్వం గడిచిన 12ఏండ్ల కాలంలో బడా కార్పొరేట్ లకు 15లక్షల కోట్ల రూపాయల దేశ సంపదను అక్రమంగా దోచి పెట్టిన నీచ చరిత్రను మూటగట్టుకున్నారని వారు ధ్వజమెత్తారు. ఏఐవైఎఫ్ జాతీయ స్థాయిలో యువజనులు, పౌరుల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తున్నదని తెలిపారు. ఉద్యోగ హక్కును ప్రతి నిరుద్యోగికి ఇచ్చేవరకు పోరా టాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.అదే విధంగా సీపీఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి. అవినీతి, అక్రమాలపై యువత నిరం తరం పోరాటాలు సల్పించాలని, 100 సంవత్సరాల సీపీఐ పార్టీ త్యాగాలను యువతలోకి తీసుకెళ్లి, సమ సమాజ స్థాపనే లక్ష్యం గా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్య క్షుడు, కార్యదర్శి ఎల్లంకి మహేష్, పేరబోయిన మహేందర్. ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్కొండూరి వెంకటేష్, జిల్లా సమితి సభ్యులు ఎండీ. నయీమ్, బద్దుల శ్రీనివాస్, సుద్దాల సాయికుమార్, బెల్లి శ్రీకాంత్, నర్సింహా చారి, అలం శెట్టి వెంకటేష్, విజయ్, భాను కృష్ణ, కంబాల వెంకటేష్, తోటకూరిశ్రీకాంత్, అనంతుల నర్సింహా తదితరులు పాల్గొన్నారులి

## విజిలెన్సు పోస్టర్ ఆవిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంత రావు

భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః



కలెక్టరేట్ కార్యాలయంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవము లో భాగంగా ప్రతి సంవత్సరము అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు నిర్వహించడం జరుగుతుందని, పాఠశాలలో చదివే విద్యార్థులకు విజిలెన్స్ పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమములో భాగముగా మంగళవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్ లో జిల్లా కలెక్టర్ హనుమంతరావు పోస్టర్ ఆవిష్కరించి జిల్లా అధికారులచేత విజిలెన్స్ ప్రతిజ్ఞ చేయించారు టోల్ ఫ్రీ నెంబర్ 14432 ని ప్రారంభించారు.కార్యక్రమం లో విజిలెన్స్ అధికారి ఏసిపి సైదులు, జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, అడ్మినిస్ట్రేషన్ అధికారి జగన్మోహన్ ప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అంతరించిపోతున్న కళలను ఆదరించాలి

### సామాజిక కార్యకర్త నోముల యాదగిరి

రామన్నపేట, మేజర్ న్యూస్:



అంతరించిపోతున్న నాటి కళలను ప్రతి ఒక్కరూ ఆదరించాలని సామాజిక కార్యకర్త నోముల యాదగిరి కోరారు. బుర్రకథ కళాకారులు కళ్లెం సాయిలు, పార్వతమ్మలనుమంగళవారంఆయన ఘనంగా సత్కరించారు.ఈ సందదర్భంగా యాదగిరి మాట్లాడుతూ నేటి సమాజంలో నాటి కళలపై ఆధారపడుతూ గ్రామాలలో సార్థకాల్ల రూపంలో తంబుర, దిన్నిస, అంజలి లాంటి వాయిద్యాలతో గత 50 సంవత్సరాల నుండి అనేక రకాల కళలతో ప్రజలను ఆకట్టుకునే కథలతో పూట గడుపుకుంటున్న సంఘటనలు అనేకమని తెలిపారు. అంతర్జాతీయ కళాకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వృత్తి కళలపై ఆధారపడిన కుటుంబాన్ని సత్కరించడం తనకు ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ జిల్లా మహిళా కన్వీనర్ కళ్లెం ధర్మనీల, ధర్మానంద్, సామా జిక కార్యకర్త వేముల సైదులు, కన్నబోయిన నరసింహ,శివ, నోముల తిలక్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

నూతనకల్, మేజర్ న్యూస్ః



మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సూర్యాపేట ఆర్డిఓ వేణు మాధవ రావు మంగళవారం పరిశీలించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కార్యక్రమం సజావుగా సాగుతున్న విధానాన్ని ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.మొంథా తుఫాను ప్రభావం నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల వద్ద నీటి నిల్వలు లేకుండా చూడడం,దాన్యం తలవకుండా తగిన కవర్లు, టార్పాలిన్ పట్టాలను ఏర్పాటు చేయడంతో పాటు వాతావరణ పరిస్థితులపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతుల నుండి ధాన్య స్వీకరణ, ధాన్యం నిలువలు,తూకం, దాన్యపు నాణ్యత పరీక్ష,తేమ శాతం వంటి అంశాలను నిర్వాహకులు పారదర్శకంగా నిర్వహించాలని పేర్కొన్నారు. అదేవిధంగా రైతులకు సమయానికి చెల్లింపులు జరిగేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను పరిశీలించి చూశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు,ఏపీఎం వెంకట్ రెడ్డి,ఆర్ ఐ లు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు,సిబ్బంది పాల్గొన్నారు.

## కిట్స్ విద్యార్థినులకు కరాటేలో బంగారు పతకాలు

కోదాడ, మేజర్ న్యూస్ః



కోదాడ లోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ విద్యార్థినులకు, గుంటూరు జిల్లా మంగళ గిరి లో జరిగిన 16 వ ఇంటర్ స్టేట్ ఇన్విటేషన్ ఛాంపియన్షిప్ నందు తమ ప్రతిభ చూపించి వివిధ కేటగిరీలల్లో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను కిట్స్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ చరవాణి ద్వారా విద్యార్థులను అభినందించారు.బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్న హర్షిత మరియు బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న అంజలి బంగారు పతకాలు సాధించారు.బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నరవళి, విజయ, శిరీష వెండి పతకాలు సాధించారు.కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ, హ్యూమానిటీస్ విభాగాదిపతి రమేష్, కరాటే కోచ్ మాదవి లత, నివిద్యార్థినులను అభినందించారు.

## భారత్ గ్యాస్ ఏజెన్సీలో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

మోత్కూర్,మేజర్ న్యూస్:



మోత్కూర్ భారత్ గ్యాస్ ఏజెన్సీ లో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారి పై సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వినియోగదారుల సంఘాల రాష్ట్ర కార్యదర్శి పోచం సోమయ్య మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మోత్కూర్ లో సివిల్ సప్లై ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారత్ గ్యాస్ ఏజెన్సీ ఎల్పిజి నిబంధనల ప్రకారం గ్యాస్ వినియోగదారునికి బుకింగ్ చేసుకున్న సీరియల్ ప్రకారంగా వినియోగదారుని ఇంటి వద్ద సిలిండర్ డెలివరీ చేసి, గ్యాస్ బిల్లుపై ముద్రించిన మొత్తానికే డబ్బులు తీసుకొని బిల్లుపై సంతకం తీసుకొని ఇవ్వాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా ఏజెన్సీ నిర్వాహకులు ఎలాంటి సీరియల్ పాటించకుండా, ప్రధాన రోడ్లపై నున్న ఖాళీ సిలిండర్ల దగ్గర మాత్రమే సిలిండర్లు డెలివరీ చేస్తూ, గ్యాస్ బిల్లు ఇవ్వకుండా బిల్లుపై వారి సంతకం లేకుండా, అదనపు బిల్లు వసూలు చేస్తున్నారని ఈ అన్యాయంపై అడిగిన గ్యాస్ వినియోగదారులను ఇది ప్రభుత్వ ఏజెన్సీ అని బెదిరిస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారని అన్నారు. మోత్కూరు పరిసర గ్రామాల్లో ఐదు కిలోమీటర్లు లోపు ఉన్న గ్రామాల్లో కూడా గ్యాస్ బిల్లుపై అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు.డొమెస్టిక్ సిలిండర్లను గృహ అవసరాలకే వినియోగించాలని నిబంధనలో ఉన్నప్పటికీ బ్లాకులో హోటల్ , కారా?నాలలో, ఇతర వాణిజ్య అవసరాలకు ఇష్టం వచ్చినట్లు అధిక ధరలకు అమ్ముతున్న వీరిపై సివిల్ సప్లై రెవెన్యూ శాఖ అక్రమంగా వాడుతున్న వారిపై చర్యలు తీసుకునే అధికారం ఉన్న మామూళ్ల మత్తులో పడి వారి జోలికి పోవడం లేదన్నారు.ఈ అక్రమాలపై తక్షణమే స్పందించకపోతే సివిల్ సప్లై అధికారులపై సివిల్ సప్లై కమిషనర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు హెచ్చరించారు.

# కార్మిక చట్టాల పరిరక్షణకు సమరశీల పోరాటాలు చేయాలి

## హమాలి లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

## సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి

మేజర్ న్యూస్,నల్లగొండ ప్రతినిధిః

కార్మికుల సంక్షేమం కోరే,హక్కుల చట్టాల పరిరక్షణ కోసం వివిధ రంగాల కార్మికులు సమరశీల పోరాటాలు నిర్వహించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డిపిలుపునిచ్చారు. మంగళవారం దొడ్డి కొమరయ్య భవన్లో మీడియా సమావేశంలో వీరారెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ కార్మికుల హక్కుల చట్టాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. ధీనికి రాష్ట్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతుందన్నారు.8 గంటల పని విధానాన్ని తొలగించి,10 గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నారని చెప్పార.కార్మికుల హక్కుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన 4 లేబర్ కోడ్లను రద్దు పర్చాలని,చట్టాలను కాపాడుకునేందుకు కార్మికులు పోరాటాలు నిర్వహించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.కార్మిక చట్టాలు సక్రమంగా అమలు జరిగే విధంగా ప్రభుత్వాలు ప్రయత్నాలు చేయాలని ఆయన కోరారు.కార్మిక శాఖ అధికారులను తనిఖీలు చేయకుండా అడ్డకుంటున్నారని విమర్శించారు.కార్మికులు పోరాడి సాధించుకున్న అగ్రిమెంట్లు, ప్రమాద బీమా వంటి సంక్షేమ పథకాలునిర్వీరమవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.కార్మికులు సంఘటితంగా హక్కుల సాధన కోసం చట్టాల పరిరక్షణ కోసం,బలమైన పోరాటాలు చేయాలన్నారు. కార్మికుల సంక్షేమంకోసం సిఐటియు అండగాఉంటుందన్నారు.హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అసంఘటిత రంగంలోపనిచేసేఅమాలీలందరికీ పిఎఫ్ ఈఎస్ఐ



ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తూ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఇల్లు లేని పేదలందరికీ ఇంటి స్థలం,ఇంటి నిర్మాణానికి రాష్ట్రం5 లక్షలు, కేంద్రం5లక్షల ఆర్థికసహకారంఅందించాలన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక..**గౌరవ అధ్యక్షుడిగా తుమ్మల వీరారెడ్డి, అధ్యక్షుడుగా డబ్బీకార్ మల్లేష్, ఉపా ధ్యక్షులుగా దండెంపల్లి సత్తయ్య,తిరుపతి రామ్మూర్తి, అవుత సైదులు,పల్లె నగేష్,గుణగంటిరామచంద్రం,కత్తులయాదయ్య,కామల్ల గురవయ్య,దుబ్బ బుర్ర య్య,ప్రధాన కార్యదర్శి ఎండి సలీం,సహాయ కార్యదర్శులు నల్ల వెంక టయ్య, కానుగు లింగస్వామి,మల్లు గౌతమ్ రెడ్డి,జిట్టా నగేష్,రొండి శ్రీను, తాడువాయి రాములు, ఎడవల్లి ఏసుబ్,కోశాధికారి భీమ గాని గణేష్,ప్రచార కార్య దర్శి,ముడావత్ రవి నాయక్ తో పాటు 38 మంది కమిటీసభ్యులను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు.

# హలో విద్యార్థి.. చలో కలెక్టరేట్..

## కార్యక్రమం విజయవంతం చేయాలి

బీబీనగర్, మేజర్ న్యూస్:



బిఆర్ఎస్వీ ఆధ్వర్యం లోరేపుయాదాద్రి భువనగిరి కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు పచ్చి మట్ల వంశీ గౌడ్ కోరారు. వచ్చిమట్ల గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫీజురీఎంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకవైపు గురుకుల పాఠశాలలను నిర్లక్ష్యంచేస్తూ మరో వైపు పేద విద్యా ర్థుల ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వక విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతు న్నారని ఆరోపించారు.రేపు జరిగే కార్యక్రమానికి విద్యార్థులు ,నాయకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వంశీ గౌడ్ కోరారు.

# జిల్లెపల్లి నెహ్రూ కుటుంబానికి ఆర్థిక సహాయం

మునగాల,మేజర్ న్యూస్:



మునగాల మండల పరిధిలోని తాడువాయి గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు జిల్లపల్లి నెహ్రూ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది వారి కుటుంబానికి సిపిఎం పార్టీ నాయకుడు గోపిని రామిరెడ్డి మంగళవారం వారి కుటుంబానికి కింటాబియ్యాన్ని, ఆర్థిక సహాయం చేశారు.రామిరెడ్డి మాట్లాడుతూ సిపిఎం పార్టీ కొరకు నిరంతరం శ్రమిస్తూ2006లో సిపిఎం పార్టీ పదవ వార్డ్ మెంబర్ గా ఎన్నికై పార్టీని బలోపేతం చేసినటువంటి జిల్లేపల్లి నెహ్రూ కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండదండలు ఉంటాయని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో మాతంగి వెంకన్న, మాతంగి విజయ్, కోట వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జిల్లపల్లి వెంకటేశ్వర్లు పదో వార్డ్ మాజీ వార్డ్ జిల్లేపల్లి బాలకృష్ణ, కోట వెంకన్న జిల్లపల్లి వెంకటయ్య, కోట ప్రవీణ్,ఆదూరి శివ, నెహ్రూ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పని ఒత్తిడిలో ఆరోగ్యం అశ్రద్ధ చేయొద్దు

## తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్

మర్రిగూడ ,మేజర్ న్యూస్:



ప్రస్తుత పరిస్థితుల్లో పనిలో బిజీగా ఉంటూ ఆరోగ్యం అశ్రద్ధ చేయొద్దని తాసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు మండల ప్రజలకు సూచించారు. మంగళవారం రెవెన్యూ కార్యాలయంలో ప్రభుత్వ వైద్యాధికారులు నిర్వహించిన హెల్త్ క్యాంప్ లో తాసిల్దార్ మాట్లాడారు. రెవెన్యూ సిబ్బందికి డయాబెటిస్ స్క్రీనింగ్ 25 మందికి నిర్వహించారు. హైపర్ టెన్షన్ రెగ్యులర్ ఎలిమెంట్స్ పై ల్యాబ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ దీపక్ ,డాక్టర్ శాలిని, ఫార్మసిస్టు బాలమని ఏఎన్ఎం ఫైమీన్ ,శ్రీలత, భాషిద్ తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ కమిటీ హాల్‌కు శంకుస్థాపన

నేరేడుచర్ల, మేజర్ న్యూస్ః



స్థానిక నేరేడుచర్ల మండలంలోని పత్తేపురం గ్రామంలో అంబేద్కర్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అంబేద్కర్ హాల్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన మాజీ సర్పంచ్ మచ్చ పాపులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ సింహాలు తమ చరిత్రను తెలుసుకోలేనంత కాలం వేటగాడు చెప్పిందే చరిత్ర అవుతుంది.ఏ విధమైన ప్రతిఫలంఆశించకుండా సమాజ చైతన్యం కోసం పాటుపడ్డ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్క యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని వారు కొనియాడారు.కార్యక్రమంలో దారా వెంకటేష్ఆరే పెద్ద సైదులు మాజీ సర్పంచ్ పాపులు ఆరే శ్రీకాంత్, మచ్చ కిరణ్, మచ్చ పెద్దశ్రీను, వట్టేపు సుందరయ్య,రమేష్ నాగరాజు శ్రీ మోహన్ రాంబాబు, ఉపేందర్, జీవన్, శ్రీను, రమణ, మరియమ్మ, పద్మ, ప్రమీల పాల్గొన్నారు.

# ఎస్సైకి కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు

చింతపల్లి, మేజర్ న్యూస్



మాల్ వెంకటేశ్వర్ నగర్ సాగర్ హైవేపై గ్రామపంచాయతీ అనుమతి లేకుండా రోడ్డుపైన చాపల వ్యాపారం చేస్తూ గ్రామ ప్రజలను ఇంటి యజమానులను ఇబ్బందికి గురిచేస్తున్న చాపల వ్యాపారులను చింతపల్లి ఎస్సై. ముత్యాల రామ్మూర్తి దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లగా, వెంటనే స్పందించి అక్కడి కి వారి సిబ్బందిని పంపించి ఖాళీ చేయించారు. ఇక్కడి వ్యాపారస్తులు, ఇంటి యజమానులు ఎస్సై కి ధన్యవాదాలు తెలిపారు. మల్లోజు .శీను, మెకానిక్ శివ, వెల్డింగ్ షాప్ చారి, ఆరోవ వార్డు కాలనీ ప్రజలు తదితరులు ఉన్నారు.

# "విద్యుత్ షాక్ తో యువకుడు మృతి"

ఆత్మకూరు (ఎం), మేజర్ న్యూస్:



మండలంలోని లింగరాజుపల్లి గ్రామంలో మంగళవారం బుషి గణేష్(26) తండ్రి నర్సింహ వృత్తి ఆటో కార్మికుడు తల్లి వ్యవసాయ కూలీ వీరికి ఒక్కగానోక కుమారుడు ఇంటి నిర్మాణానికి నాటిన ఇనప పైపును తండ్రి కొడుకు ఇద్దరు ఊడదీసే క్రమంలో 11కేవి విద్యుత్ వైర్ కు తగలడంతో కొడుకు అక్కడికక్కడే మృతి చెందాడు తండ్రి స్వల్ప షాక్ తో బయటపడ్డాడు ఈ ఘటన వలన కుటుంబ సభ్యులు బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు ఈ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండి ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామ ప్రజలు అన్నారు.

# యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులుగా

## కలకొండ శివకృష్ణ

అడవిదేవులపల్లి, మేజర్ న్యూస్ః



నల్గొండ జిల్లా ఈ - పంచాయతీ ఆపరేటర్స్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నల్గొండలో నిర్వహించిన సమావేశంలో అధ్యక్షుడిగా కనగల్ కి చెందిన కందుల వెంకన్న, ఉపాధ్యక్షుడిగా త్రిపురారంకి చెందిన కలకొండ శివకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా తండు లింగస్వామి ఎంపికయ్యారు. జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు ఖాసిం, ఉమ్మడి ఈ పంచాయతీ డీపీఎం బాణాల గంగాధర్ తదితరులు నూతన కమిటీని సన్మానించారు.

## స్నేహితుడి కుటుంబానికి చేయూత

**మర్రిగూడ, మేజర్ న్యూస్:**



మర్రిగూడ మండల కేంద్రానికి చెందిన ఈద అజయ్ ఇటీవలి అనారోగ్యం తో మరణించారు. విషయం తెలుసుకున్న మృతుడి పదవ తరగతి 1998-99 స్నేహితులు తల చెయ్యి వేసి 50 వేల రూపాయలను మృతుడి భార్యకు అందజేశారు. స్నేహితులు అంటే హాయ్ అంటే హాయ్ బాయ్ అంటే బాయ్ అనే కాకుండా అత్యవసర పరిస్థితుల్లో అండగా ఉండటమే నిజమైన స్నేహితులుఅని నిరూపించారు ఆపూర్వప్ప విద్యార్థులు. భవిష్యత్తులో ఆ చిన్నారుల చదువుకుసహాయపడతామని వారుస్నేహితుడి కుటుంబానికిహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గునుగంటి యాదయ్య గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, ఈద కృష్ణ, కొడిచెర్ల రవి, పిట్టల ప్రభాకర్, సాయి కుమార్, ఇష్యునాయక్, నీల మహేష్, వెంకటయ్య, జగన్, జంగయ్య పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**దేవరకొండ, మేజర్ న్యూస్:**



జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సందర్భంగా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా మంగళవారం రహ్మత్ నగర్ డివిజన్లో బూత్‌లెవెల్ మీటింగ్ ఏర్పాటుచేసి మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి ప్రజాపాలనే ధ్యేయంగ పనిచేస్తుందన్నారు జరగబోయే ఎన్నికల్లో జూబ్లీహిల్స్ ఓటర్లు చేయి గుర్తుపై ఓటేసి నవీన్ యాదవ్ ను అత్యధికమెజార్టీతో గెలిపించాలని రహమత్‌నగర్‌ప్రజలను దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరజ్ ఖాన్, , శ్రీధర్ రెడ్డి, రాంసింగ్ పాల్గొన్నారు.

## సమగ్ర వికాసానికి కథలు దోహదం చేస్తాయి: కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి

**మేజర్ న్యూస్, నల్లగొండ ప్రతినిధి:**



విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికిసమగ్ర, వికాసానికి కథలు ఎంతగానో దోహదపడతాయని పిల్లల కథా రచయిత కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి తెలిపారు. మంగళవారం నల్లగొండ మండలంలోని గుట్ట కింది అన్నారం ప్రాథమిక పాఠశాలకు తాను రాసిన బంతిపూలు,బహుమతి, మొలకలు,ఊగుతున్న ఉయ్యాల,బాల చెలిమి, చేతిరాత వంటి బాల సాహిత్య పుస్తకాలను ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా రచయిత బుచ్చిరెడ్డి మాట్లాడుతూ పిల్లలు చిన్నప్పటినుండే కథలు చదివే అలవాటు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే అనేక ప్రభుత్వ పాఠశాలలకు బాల సాహిత్య పుస్తకాలను అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనిమద్దె సైదులు,గౌతమి,గ్రామ కార్యదర్శి సాయి చరణ్ కోమటిరెడ్డి అరుణ, గ్రామవాసి నాగార్జున రెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరంగా కఠిన చర్యలు

**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:**



నేరేడుచర్ల జయలక్ష్మి ఫర్టిలైజర్ షాపును హుజూర్నగర్ డివిజన్ సహాయ వ్యవసాయసంచాలకులు రవి,మండలవ్యవసాయ అధికారి షేక్‌జావేద్‌తనిఖీ చేశారు విత్తనాల స్టాక్ రిజిస్టర్, వాటి యొక్క సోర్స్ సర్టిఫికేటు, ఫిజికల్ స్టాక్ నీ వెరిఫై చేశారు విత్తన చట్టాలకు లోబడి వ్యాపారం చేయాలని తగు సూచనలను వివరించారు ఈసందర్భంగా రైతులకు సూచనలు ఇవ్వడం జరిగినది. రైతులందరూ కూడా తప్పకుండా సీడ్ లైసెన్సు కలిగిన డీలర్ వద్ద మాత్రమే విత్తనాలని కొనుగోలు చేయాలి. కొనుగోలు చేసేటప్పుడు ఏ కంపెనీ విత్తనాలని కొనుగోలు చేస్తున్నారో సరిచూసుకొని వాటి యొక్క పూర్తి వివరాలతో బిల్లుతో కొనుక్కోవాలి, బిల్లును తీసుకొని వెళ్ళాలి. విత్తనాలు తీసుకెళ్లిన రైతులు ముందుగా మండే కట్టుకొని చూసుకున్న తర్వాత మాత్రమే నారు పోసుకోవాలి, మొలక శాతంలో ఏమైనా సమస్య ఉన్నట్లయితే వెంటనే సంబంధిత డీలరు లేదా అధికారులు ని సంప్రదించాలి.లూజుగా/విడిగా ఎవరి వద్ద కూడా విత్తనాలు కొనుగోలు చేయరాదు. అన్నారు.రైతు వారిగా ఎవరైనా విత్తనాలు అమ్మదలు చుకుంటే ముందుగా సాగు పూర్తి వివరాలతో జిల్లా వ్యవసాయ అధికారి కి దరఖాస్తు పెట్టుకుంటే, సంబంధిత అధికారులు పరిశీలించిన తర్వాత జిల్లా వ్యవసాయ అధికారి నుంచి అమ్ముకోవడానికి అనుమతిపత్రాన్ని తీసుకోవాలి. అలా తీసుకోకుండా విడిగా ఎవరైనా విత్తనాలు విక్రయించి నట్లయితే అట్టి వారి మీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది లైసెన్స్ లేకుండా విత్తనాలు ఎవరైనా అమ్మినట్లు తెలిస్తే అట్టి వారి మీద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

**ఆలేరు, మేజర్ న్యూస్:**



పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఆలేరు పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ. యాలాద్రి నాయకత్వంలో మరియు ఎస్.ఐ వినయ్ సిబ్బంది ల సమన్వయంతో ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ,ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాల, వి.ఆర్. జూనియర్ కళాశాలలో "మాదకద్రవ్యాల ముప్పు, నివారణలో పోలీసుల పాత్ర – విద్యార్థులు మాదకద్రవ్యాలకు ఎలా దూరంగా ఉండాలి" అనే అంశం పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో విద్యార్థులు విస్తృతంగా పాల్గొని తమఅభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తపరిచారు.మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు వాటి వల్ల యువతపై పడే మానసిక,శారీరక నష్టాలు,వాటి నివారణలో పోలీసుల పాత్ర వంటి అంశాలను స్పష్టంగా వివరించారు.ఈ సందర్భంగా ఎస్.హెచ్.ఓ యాలాద్రి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వ్యక్తి జీవితాన్ని నాశనం చేయడమే కాకుండా కుటుంబం,సమాజానికి కూడా నష్టం కలిగిస్తాయి.యువత ఈ ప్రమాదకర అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలు,విద్య మరియు సృజనాత్మక కార్యకలాపాలపై దృష్టి పెట్టాలి" అని సూచించారు.అలాగే పోలీసులు నిరంతరం మాదకద్రవ్యాల రవాణా,విక్రయాలను అరికట్టడానికి కృషి చేస్తున్నారని చెప్పారు.పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు,ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందిఅధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికారులకు ప్రత్యేక వైద్య శిబిరం

**మునుగోడు,మేజర్ న్యూస్:**



ప్రభుత్వ ఉద్యోగులు ఆరోగ్యంగా ఉండటం ద్వారానే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరని మండల ప్రత్యేక అధికారి,జిల్లా పంచాయతీ అధికారి కె. వెంకయ్య తెలిపారు.మంగళవారం మండల పరిషత్ పరిషత్ కార్యాలయంలో మండల వైద్యాధికారుల ఆధ్వర్యంలో మండల మరియు గ్రామ పంచాయతీ స్థాయి అధికారులకు వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆరోగ్య పరీక్షలు ప్రతి ఒక్కరికి అవసరమని, ఈ తరహా శిబిరాలు తరచుగా నిర్వహించాలన్నారు.అనంతరం శిబిరంలో మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయం, పంచాయతీ శాఖ, ఈజిఎస్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని రక్తపోటు, షుగర్, హిమోగ్లోబిన్ తదితర పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నెలపట్ల నరేశ్, ఎంపీడీవో గంగుల యుగేందర్ రెడ్డి,మండల విద్యాధికారి తలమల్ల మల్లేశం,మండల వైద్యాధికారిణి నర్మద,ఇంచార్జి ఎంపీవో జానకిరాములు,ఈజిఎస్ ఏపీఎం నిదుర శ్రీనివాస్, ఈసీ జిడిమడ్ల మల్లేష్,ఆర్ఐ చింతనూరి వంశీకుమార్ , ఏఎస్ఓ అశోక్ కుమార్ ,రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ కొప్పోలు మల్లికార్జున్, జూనియర్ అసిస్టెంట్ రంజిత్ కుమార్, టైపిస్ట్ యాదగిరి, ఈజిఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు ఇంద్ర నాగరాజు,కృష్ణవేణి అలివేలు,నాగమణి, నవనీత సిఓలు ఆవుల నరసింహ, జ్యోతి, ఏంసిఓలు సాదత్,శరత్,స్టాలిన్ ఎంఆర్ఓ సిబ్బంది పగడాల పారిజాత, స్పందన,సుమతి,సైదమ్మ, పంచాయతీ కార్యదర్శులు చిత్రం రమేష్ , పి.రాజశేఖర్ రెడ్డి,జిపిఓలు శ్రీనివాస్ రెడ్డి,లింగస్వామి, లింగయ్య పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ముట్టడి విజయవంతం చేయాలి

**దేవరకొండ, మేజర్ న్యూస్:**



బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నేడు "హలో విద్యార్థి చలో కలెక్టరేట్" ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయాలి అని బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ కోరారు. మంగళవారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూపెండింగ్‌లో ఉన్న ఫీజురియాంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌చేస్తూ కలెక్టరేట్‌ముట్టడి నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒక వైపు గురుకుల పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తు మరో వైపు ఎస్సీ,ఎస్టీ,బీసి పేద విద్యార్థులకు ఫీజు రియాంబర్స్ మెంట్ ఇయ్యాక దాదాపు 23 నెలలు డిగ్రీ పూర్తి అయినా విద్యార్థులు పై చదులకు పోవడానికి టిసిలు ఇయ్యకుండా విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందిఅనిఆయన తెలిపారు. విదేశీ విద్యను అభ్యసిస్తునటువంటి అంబేద్కర్ స్కాలర్ షిప్ ఎస్సి,ఎస్టి,బిసి జ్యోతి రావుపూలే స్కాలర్ షిప్, మైనారిటీ విద్యార్థులకి గత మూడు సంవత్సరల నుండి పెండింగ్‌లో ఉన్నటు వంటి 350కోట్ల రూపాయలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ పనులు చేసిన తమ మంత్రులకు బిల్లులు క్లియర్‌చెసింది కానీవిద్యాసంస్థ యాజమాన్యంలకు మాత్రం ఫీజురీయింబర్స్మెంట్ బిల్లులు క్లియర్ చేయలేకపోయారుఅని ఆయనఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు బకా యిలు ప్రభుత్వం విడుదల చేసే వరకు బిఆర్ఎస్వీ తరుపునపోరాటం ఆగదుఅని అన్నారు. తక్షణమే పెండింగ్‌లోఉన్న 8150 కోట్ల ఫీజురియాంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్స్‌నోవిడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలి

## జాయింట్ సెక్రటరీ భీమ్ సింగ్

**నాగార్జునసాగర్ ,మేజర్ న్యూస్ః**



ఇంటర్మీడియట్ విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని ఇంటర్మీడియట్ విద్యా మండలి జాయింట్ సెక్రెటరీ భీమ్ సింగ్ కోరారు. మంగళవారం నాగార్జునసాగర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులు,అధ్యాపకులతో సంయుక్తంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ పోటీ పరీక్షల నిర్వహణ దృష్ట్యా ఇంటర్మీడియట్ పరీక్షలను ముందస్తుగానే జరిపేందుకు బోర్డు నిర్ణయించిందని ఈ మేరకు పరీక్షల షెడ్యూల్ విడుదల చేసిందని తెలిపారు. విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేసేందుకు డిసెంబర్ చివరి వరకు సిలబస్ పూర్తి చేయాలని తెలిపారు. జాతీయ పోటీ పరీక్షలకు సిద్ధం చేసేందుకు విద్యార్థులకు ప్రముఖ సంస్థలతో ఆన్లైన్ కోచింగ్ ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డు అందించే ఫలాలు విద్యార్థులకు చేరేలా అధ్యాపకులు కృషి చేయాలని కోరారు. విద్యార్థులకు పోటీ పరీక్షల పట్ల ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. విద్యా విషయాలలో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక చొరవ తీసుకొని వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. రెగ్యులర్గా పాఠశాలకు కళాశాలకు రాని విద్యార్థుల నివాసాలను సందర్శించి తల్లిదండ్రులకు విద్యా ప్రాధాన్యతను వివరించాలని సూచించారు. పర్యటనలో భాగంగా విద్యార్థుల నివాసాలను ఆయన సందర్శించి విద్యార్థులకు తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట కళాశాల ప్రధానాచార్యులు దాసరి రాజశేఖర్ అధ్యాపకులు బి సతీష్ చంద్ర,చింతపల్లి వెంకటయ్య, ప్రసన్నలక్ష్మి,బంగారు ఉపేంద్ర చారి, గోపాలకృష్ణ ఉన్నారు.

## తన్నీరు సత్యనారాయణకు ఘన నివాళులు

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ః**



మాజీమంత్రి , సిద్దిపేట నియోజకవర్గ శాసనసభ్యులు టి. హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మంగళవారం మృతి చెందడం పట్ల శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి నివాళులు అర్పించారు. సత్యనారాయణ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తూ అనంతరం శోకసముద్రంలో ఉన్న హరీష్ రావు ను వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని కోరారు.

## ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**నూతనకల్, మేజర్ న్యూస్ః**



రైతులు పండించిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బక్కహేమ్ల తండాలో ఎన్ డి సి ఎం ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు చూసుకోవాలని, వర్షాలు ఉండడంతో అధికారులు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుగులోతు కృష్ణానాయక్,శంకర్ నాయక్, నరసింహ,అచ్చలి,రాజు నాయక్, మాన్య నాయక్,మదర్ లక్పతి, వెంకన్న,కృష్ణ,నవీన్,రాము, శ్రీకాంత్,రైతులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పోలీస్ అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

**బీబీనగర్, మేజర్ న్యూస్:**



శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు అమరుల త్యాగాలు ఎప్పటికీ వెలకట్టలేనివని ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి అన్నారు.మంగళవారం పోలీసు అమరుల దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని పోచంపల్లి రోడ్డు చౌరస్తాలో అమరుల త్యాగాలను స్మరించుకుంటూ వివిధ పార్టీ నాయకులతో కలిసి అమరులకు నివాళులు అర్పించి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం,దేశ శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీసుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యతఅని. అమరవీరుల స్ఫూర్తిని గుర్తుచేసుకోవడం,ఎ ారి కుటుంబాలకు అండగా నిలవడం,వారి త్యాగాలను గౌరవించడం ముఖ్యమని అన్నారు.కార్యక్రమంలో ఎస్సై రమేష్,పోలీస్ సిబ్బంది,పాల్గొన్నారు.

## క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణ పరిష్కారం చేపడతా

**మునుగోడు,మేజర్ న్యూస్:**



క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణ పరిష్కారం చేపడతానని ఇరిగేషన్ శాఖ డిఈ ప్రేమ్ కుమార్ రైతులకు హామీ ఇచ్చారు.మంగళవారంఆయన పిలుపు మేరకు వచ్చిన రైతులతో మునుగోడు కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రైతులు ఆయనకి కిష్టాపురం చెక్ డ్యామ్ కు సంబంధించిన సమస్యలను వివరించారు.రైతుల ఆవేదనలను విన్న ఆయన బుధవారం స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలనచేస్తున్నారన్నారు.ఒకవేళ క్షేత్రస్థాయిలో పరిష్కారం జంగకపోతే రైతుల పక్షాన ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నామనీ రైతులు విన్నవించారు.ఈ కార్యక్రమంలో వేదాంతం గోపీనాథ్, ఇప్పర్తి మాజీ ఉపసర్పంచ్ పులకరం సైదులు, గ్రామాల రైతులు బూడిది నర్సింహా, జుట్టు వెంకటయ్య, బూడిది వెంకయ్య, దోటి వెంకటేష్, పుల్కరం బాలకృష్ణ, చీమల వరుణ్, పుల్కరం రవి, దోటి శ్రీను, జిల్లా స్వామి, చీమల రాకేష్ తదితరులు రైతులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**విశ్వంభర, గుండాలః**



మండలంలో ఉన్న రైతులందరు తమ పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోని సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశువుల ఆరోగ్యాన్నీ పరిరక్షించుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్ అన్నారు,గుండాల మండల, అనంతారం గ్రామం లో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీకాలు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు,కార్యక్రమంలో భాగంగా సుమారు 218 పశువులకు టీకాలు వేయడం జరిగింది అని తెలిపారు కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రాజు గోపాలమిత్రలు గోవిందు, కిష్టయ్య , శ్రీను,నరేష్,శేఖర్ రైతులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామికి విశిష్ట పూజలు

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః**



స్వర్ణ గిరి దివ్య క్షేత్రంలో మంగళవారం శ్రీవెంకటేశ్వర స్వామి వారికి విశిష్ట పూజలు చేశారు అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి నిత్య కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా అర్చక స్వాములు నిర్వహించారు అనంతరం సిద్ధి కొరకు శ్రీ సత్యనారాయణ వ్రతమును ఆచరించారు ప్రతిరోజు స్వర్ణ గిరి దివ్య క్షేత్రంలో అన్నప్రసాదన వితరణలో భాగంగా మంగళవారం 3000 మందికి పైగా భక్తులు పాల్గొని నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు అనంతరం స్వామివారిని తిరువీధి ఉత్సవ సేవ ముగిసిన తర్వాత శ్రీ వెంకటేశ్వర స్వామి వారు దేదీప్యమాన్యంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు అర్చకులు వేద మంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారి కి అర్పించి కర్పూర మంగళహారతులు సమర్పించినారు పలువురు ప్రముఖులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## ఉచిత కంటి శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**



పట్టణ కేంద్రంలోని సాన్ జాన్ పాఠశాల ఆవరణంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 2న నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరంను మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి పెద్దగొని మౌనిక గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్ లు కోరారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని స్థానిక శాసనసభ్యులు కార్యాలయంలో యువజన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొనివారు మాట్లాడారు. 50సంవత్సరాల వయసు పైబడిన వారు విధిగా ఆధార్ కార్డు, దూరవాణి నెంబర్, గతంలో వాడిన మాత్రల వివరాలు తీసుకొని రావాలని సూచించారు. సమా వేశంలో మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చౌట లింగస్వామి, మండల ప్రధాన కార్యదర్శులు మోటే మహేందర్ పబ్బతి వెంకటేశం, ఆలే మురళి ఆవుల రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు పొట్ట సందీప్ గౌడ్, ఉదరి నర్సింహా, తిగుళ్ల ప్రవీణ్, శేఖర్ రెడ్డి, ఈశ్వర్, సాయి, సతీష్,అమీర్, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్‌ను సందర్శించిన అడిషనల్ జిల్లా కలెక్టర్ భాస్కరరావు

**వలిగొండ, మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలోని మోడల్ స్కూల్ కస్తూర్బా గాంధీ హాస్టల్ కాలేజీని మంగళవారం అడిషనల్ జిల్లా కలెక్టర్ భాస్కరరావు సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మోడల్ స్కూల్ కస్తూర్బా కాలేజీలో సిబ్బంది విద్యార్థులతో అక్కడి వసతులు ఆహార నాణ్యత వంటగది తరగతి గదులు శుభ్రత నీటి సమస్యలు డ్రైనేజీ తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు ఇంకా ఫుడ్ కమిటీ విద్యార్థులతో ఆయనమాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు ఏమి ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు ఇంకా ఎలాంటి మంచినీటి సమస్య తలెత్తకూడదని మిషన్ భగీరథ డిఈ ని ఆదేశించారు అనంతరం వలిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య కేంద్రం లోని ఓపిని సందర్శించి అటెండెన్స్ రిజిస్టర్ను తనిఖీ చేశారు ఇంకా రోగులకు అందించే సదుపాయాల గురించి కూడా ఆయన అడిగి తెలుసుకున్నారు వర్షాకాలం నేపథ్యంలో ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని భాస్కరరావు సూచించారు అలాగే యుపిఎస్ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి అకాల వర్షాలు కురుస్తున్నందున జబ్బులు ప్రబల్లే ప్రమాదం ఉందని ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు ఇంకా రోజు వచ్చే స్త్రీ శిశు



వుల సంఖ్య వారికి అందించే ఆహార నాణ్యత మెడిసిన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ అందిస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధి మాటలతో కాదు చేతలతో చూపండి

**మోటకొండూర్, మేజర్ న్యూస్:**



మండల అభివృద్ధి మాటలతో కాదు,చేతలతో చూపించాలి అని బీజేపీ జిల్లా నాయకుడు పీసరి తిరుమలరెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు.మంగళవారం మం డల కేంద్రం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల కేంద్రంలో తాహసిల్దార్,ప్రజా పరిషత్ ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలకు సంబంధించి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంత్రి, ఎంపీ,తో కలిసి నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమాలు కేవలం రాబోయే స్థానిక ఎనికల కోసమే చేసిన నాటకమని,ఎక్కడ ఆఫీస్ అనువుగా ఉంటుందో పరిశీలించకుండా ప్రజాసేవలకు కాకుండా అధికారపార్టీ నాయకుల ప్రయోజనాలకు అనుగుణంగా ఉందన్నారు. అరఎకరం భూమికూడా పూర్తి స్థాయిలో కేటాయించకుండానే శంకుస్థాపన జరపడం వందల కోట్లతో అభివృద్ధి ప్రకటనలు చేస్తూ ప్రజలను మోసం చేయడానికే అని విమర్శించారు. ఇక్కడ ఒకటి -అక్కడ ఒకటి కాకుండా భవన సముదాయం ఒకేచోట నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, తండ కృష్ణగౌడ్ మల్గా అశోక్, గాజుల ప్రవీణ్,చిర్రరవి,ఆలేటి నాగరాజు, బాల్దనరసింహ,శనిగరం ప్రదీప్ పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రం పరిశీలన

**నిడమనూరు, మేజర్ న్యూస్:**



నిడమనూరు మండల పరిధిలో గల తుమ్మడం ఎస్ఏ వన్ పరీక్ష కేంద్రాన్ని తాసిల్దార్ జంగాల కృష్ణయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విలువైన సమయాన్ని వృధా చేసుకోవద్దని పేర్కొన్నారు. విద్యార్థినివిద్యార్థులకు పరీక్షలపై సూచనలు సలహాలు చేశారు.తదుపరి ముకుందా పురంలోని జడ్పీహెచ్ఎస్‌లో తరగతిగదులను, పరీక్ష కేంద్రాలను, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.ప్రతిరోజు ఆటలు ఆడాలని ఆరోగ్యంగా ఉండాలని, పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు కావాలని శ్రద్ధగా పాఠాలు వినాలని ఏ రోజు పనిని ఆరోజే పూర్తి చేసుకోవాలని సూచనలు చేశారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం భోజనం అందించాలని ఏజెన్సీ వారికి సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎల్ వెంకన్న, పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు కే నాగజ్యోతి, కార్యదర్శి వెంకట్రావు, పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు పై క్షేత్ర సందర్శనకు వెళ్లిన రైతులు

**తుంగతుర్తి, మేజర్ న్యూస్:**




ఆయిల్ పామ్ తోటల సాగులో మెలుకువలు తెలుసుకొనేందుకు తుంగతుర్తి,, సూర్యాపేట డివిజన్ పరిధిలోనిమండలాలకు చెందినపలువురు రైతులు మంగళవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా సత్తుపల్లి, దమ్ముపేట మండలాలకు క్షేత్ర సందర్శనకు వెళ్లారు. ఇట్టి కార్యక్రమంను సూర్యాపేట డివిజన్ ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి కే స్వాతి జెండా ఊపి ప్రారంభించారు. తుంగతుర్తి సూర్యాపేట డివిజన్ పరిధిలో ని మండలాల్లో ఆయిల్ పామ్ తోటల సాగు చేయాలనుకునే రైతులు క్షేత్ర సందర్శకు వెళ్లి ఆయిల్ పామ్ సాగుచేస్తున్న రైతులతో ముఖా ముకి చర్చించారు.ఈ కార్యక్రమం లో ప్రాంతీయ ఉద్యాన అధికారిని స్వాతి, పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ జిల్లా మేనేజర్ వి శశి కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ అశోక్, విస్తరణ అధికారులు ముత్యం రాజు కే రాము, వి అనిల్, క్షేత్ర సహాయకులు భద్రాచలం,నాగరాజు, రమేష్, కరుణాకర్, సందీప్, లింగయ్య, అశోక్ పాటు రైతులు పులుసు వెంకటయ్య, జనార్దన్ రావు, కొండల్ రెడ్డి, ఉదయ్ రావు, తొ పాట పలువురు రైతులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనం తో విజ్ఞానాన్ని పెంచుకోవచ్చు

**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:**



పుస్తకాలను చదవడం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించు కొనేందుకు ఉపయోగపడుతుందని యాదగిరిగుట్ట పోలీస్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ నాయుడు అన్నారు.మంగళవారం యాదగిరిగుట్ట లో నవ చేతన సంచార పుస్తకాలయం ను ఆయన ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సాంకేతిక, సామాజిక, శాస్త్రీయ అంశాలు పిల్లలకు ,కుటుంబానికి సంబంధించిన అనేక పుస్తకాలు సమాజంలోకి తీసుకురావడంలో భాగంగా నవ చేతన విజ్ఞాన కేంద్రం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు.సంచార పుస్తకాలయం ను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు అనేక పుస్తకాలు ముఖ్యంగా ఉద్యోగాలకు సంబంధించిన కాంపిటేటివ్ పుస్తకాలు కూడా ఇందులో అందుబాటులో ఉంచారన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ భాస్కర్ సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గోద శ్రీరాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బండి జంగమ్మ, కళ్లెం కృష్ణ, పేరబోయిన మహేందర్ సిపిఐ మున్సిపల్ కార్యదర్శి బబ్బూరి శ్రీధర్,నాయకులు పేరబోయిన పెంటయ్య, పేరబోయిన బంగారి మాటూరి మల్లయ్య,అరె పుష్ప, గోపగాని రాజు, కోకల రవి, మునుకుంట్ల నరసమ్మ, గుండు వెంకటేష్ అనంతుల నరసింహ వెంకటేష్ రాములు సత్తిబాబు చందు నాయక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**



పట్టణంలోని స్థానిక 11వ వార్డు బొమ్మాయిపల్లి యందు మెప్మా మహిళా సంఘం వారి ద్వారా ఏర్పాటు చేయబడిన ప్యాడి ప్రోక్యుర్మెంట్ సెంటర్ ను మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి రేఖ బాబు రావు ప్రారంభించి మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి రామలింగం తహిసిల్దార్ అంజి రెడ్డి, మాజీ చైర్మన పోతంశెట్టి వెంకటేశ్వర్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ గౌరవ మాజీ కౌన్సిలర్ జిట్టా వేణు గోపాల్ రెడ్డి డీఎంసీ ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**తుర్కపల్లి, మేజర్ న్యూస్:**



తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆలేరు మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఐకేపీలో ధాన్యం అమ్మిన రెండు రోజుల వ్యవధిలోనే డబ్బులు తమ అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు కార్యక్రమంలో తుర్కపల్లి మండల తాహశిల్దార్ దేశ్య నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్టు నాయక్ ,మాజీ ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు నాయక్,మండల సమైక్య సీసీ రమణ,దత్తాయ పల్లి,వేల్పుపల్లి,వెంకటాపూర్ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రా మ శాఖ అధ్యక్షులు దేవరుప్పల మల్లేష్, కూరెల్లి రాజాలు గౌడ్,రాగుల శ్రీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఐనాల మహేందర్ రెడ్డి,దేవరుప్పల బాల య్య, ధ్యాన బోయిన బొందయ్య,గుగులోతు దూప్ సింగ్ నాయక్,కల్లూరి వాసుదేవ రెడ్డి,గాజె మల్లేష్, యువజన కాంగ్రెస్ నాయకులు,పసుల సత్యనారణ యాదవ్, ధ్యాన బోయిన నవీన్,ధ్యాన బోయిన నరేష్,ఆరుట్లఉదయ్ రెడ్డి,ఏనుగు సిద్ధులు, గుంటి మహేష్ యాదవ్,,పాల బాల్ శెట్టి గౌడ్, కొండ బాలయ్య గౌడ్, మార్క ఆంజనేయులు గౌడ్,పాల సత్తయ్య గౌడ్,ధ్యాన బోయిన పాల్గొన్నారు.

# కేటీఆర్ కు వినతిపత్రం అందించిన ఎస్కే చాంద్

**రామన్నపేట, మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తెలంగాణ ఉద్యమకారులు కృషి చేశారని వారికి ఇండ్ల స్థలాలు, పింఛన్లు, హెల్త్ కార్డులు ఇవ్వాలని ఉద్యమకారుల త్యాగాలను మర్చిపోవద్దని, నిజమైన తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించాలని తనవంతు ప్రయత్నం చేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ ఉద్యమకారులఫోరం మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్‌చాంద్ వినతిపత్రంలో కోరారు.



# ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పై చర్యలు తీసుకోవాలి

## యాదగిరిగుట్ట పట్టణ సిఐకి ఫిర్యాదు



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:**

అధికార దుర్వినియోగం చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్ర వెంకటయ్య డిమాండ్ చేశారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కలిసి యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో పట్టణ సీఐ భాస్కర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. బీర్ల ఐలయ్య పై వస్తున్న అక్రమ ఆస్తుల ఆరోపణలు దృష్టి మళ్లేందుకే పార్లమెంట్ సభ్యుడు చామల. కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గత సోమవారం హరీష్ రావులపై ఫిర్యాదు చేసినట్టు ఆయన ఆరోపించారు. ఎమ్మెల్యే స్వగ్రామమైన సైదాపురం, మాసాయిపేట గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 726లో సుమారు 15 ఎకరాల భూమిని రైతులను మోసం చేసి స్పెక్ట్రా వెంచర్ కు విక్రయించాలని అన్నారు. సదరు వెంచర్ను డెవలప్మెంట్ చేసి ప్లాట్లు విక్రయిస్తామని కస్టమర్లను మోసం చేసి ప్లాట్లు విక్రయించి వీరిని మోసం చేశాడన్నారు. వెంచర్ లో ఎలాంటి డెవలప్మెంట్ చేయకుండా ఉండటంతో కస్టమర్లకు ప్లాట్లు ఎక్కడున్నాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ఎమ్మెల్యే చేసిన మోసంతో కష్టమర్లకుప్లాటు దొరకడం లేదని దీనిపై విచారణ చేపట్టాలని కోరారు. రాజపేట మండలంలోని చల్లూరుగ్రామంలో సర్వేనెంబర్ 322లో 600ఎకరాలు సీలింగ్ భూమిని ఇలాంటి డాక్యుమెంట్ లేకుండా అక్రమంగా తన పేరున క్రమబద్ధీకరించుకున్నాడని పోలీసులదృష్టికి ఆయన తీసుకెళ్లారు. ఇటీవల కాలంలో ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం సుమారు రూ. 200 కోట్ల విలువచేసే 100 ఎకరాల భూములను అక్రమార్గంలో సంపాదించాడని తుర్కపల్లికి చెందిన సాధారణ వ్యక్తి ఏసీబీ ఆదాయ పనుల శాఖ అధికారులకు ఫిర్యాదు చేశాడని దీనిపై సమగ్రంగా విచారించాలన్నారు. బొమ్మలరామారం మండలంలోని రంగాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సుమారు 20 ఎకరాల భూమిని వివాదం ఉండగా సెటిల్మెంట్ చేసి తీసుకున్నట్లుగా ఆరోపణలు ఉన్నాయని గుర్తు చేశారు. రాజపేట మండలంలోని చల్లూరుగ్రామంలో ఎలాంటి పరిపాల అనుమతులు గ్రామపంచాయతీ తీర్మానం లేకుండానే క్రషర్ నిర్మాణం చేపట్టారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు అన్నారు. హైదరాబాదులోని ఉప్పల్ చెరుకట్ట వద్ద ఎకరం భూమి, నాగోల్ లోని రూ. 13 కోట్ల భవనం బంజారాహిల్స్ లోని రూ. 13 కోట్ల విల్లాస్ తదితర స్థిరాస్తులు ఎలా కొనుగోలు చేశారు. సాంబార్ కొండ కింద నిర్మాణంలోఉన్న పార్కింగ్, చెరువు ఎలిపాడు ప్రాంతంలో మట్టి కాంట్రాక్టు లో కాంట్రాక్టుకు డబ్బులు చెల్లించకుండా అక్రమాలకు పాల్పడి సుమారురూ. 50 కోట్లు అప్పనంగా స్వాహా చేసినట్టు తమ దగ్గర ఆధారాలు ఉన్నాయని చెప్పి అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ చైర్మన్ ఇమ్మడి రామ్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మిట్ట వెంకటయ్య , కసావు శ్రీనివాస్, పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి, పేరు పాయింట్ సత్యనారాయణ, కొన్యాల నరసింహారెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వాయు పుత్రునికి ఆకు పూజ

**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:**



యాదాద్రి పుణ్యక్షేత్రంలో మంగళవారం నిత్యారాధనలతో పాటు క్షేత్రపాలకుడైన వాయు పుత్రుని కొలుస్తూ ఆకు పూజ పర్వాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. యాదాద్రి కొండ పై అనుబంధశివాలయం చెంతనఉన్నక్షేత్రపాలకుడు వాయు పుత్రునికి ఆకు పూజను ఘనంగా నిర్వహించారు. వాయు పుత్రునికి సింధూ రంతో అలంకరించి అభిషేకించారు. తమలపాకులతోఅర్చించి లలితాపారాయణం చేశారు. ఆంజనేయస్వామికి ఇష్టమైన వడపప్పు, బెల్లం, అరటి పండ్లను నైవేద్యంగా సమర్పించారు. ఈ పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## జూబ్లిహిల్స్ ప్రచారానికి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

**ఆత్మకూరు (ఎం), మేజర్ న్యూస్:**



జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో భాగంగా కాంగ్రెస్పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కొరకు ఆత్మకూర్ ఎం మండల నాయకులు మంగళవారం రోజు జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమ్మత్ నగర్ డివిజన్ 166 బూత్ లో విస్తృతంగా పర్యటించి ప్రతి యొక్క ఇంటింటికి తిరిగి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలను పనులను వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ చెయ్యి గుర్తుపై ఓటు వెయ్యాలని ఓటర్లను కోరడం జరిగింది. కార్యక్రమంలో ఆత్మకూర్ (ఎం) కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుచిత్తార్లఅనిల్,మండలనాయకులు దొంతరబోయిన భాస్కర్ పాల్గొన్నారు.

# అధిక వడ్డీలు వసూలు చేసే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవు

## చండూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.ఆదిరెడ్డి

**మునుగోడు,మేజర్ న్యూస్:**




అధిక వడ్డీలు వసూలు చేసే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని చండూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.ఆదిరెడ్డి హెచ్చరించారు. సోమవారం రాత్రి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్చౌరస్తాలో అధికవడ్డీలు, సైబర్ నేరాలు, దొంగతనాలు, చైన్ స్నాచింగ్, ఆన్లైన్ బెట్టింగ్స్, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అధిక వడ్డీలు వాసులు చేసే వారికి భయపడకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, ఆన్లైన్బెట్టింగ్స్ ద్వారా మోసపోవకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయరాదని హెచ్చరించారు. హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వల్ల ప్రాణనష్టం జరుగుతోందని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఎస్సై ఇరుగు రవి, పోలీస్ సిబ్బంది, వ్యాపారవేత్తలు, విద్యార్థులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**భూదాన్ పోచంపల్లి మేజర్ న్యూస్:**



ఇటీవల గుండెపోటుతో మరణించిన పురపాలక కేంద్రానికి చెందిన కరగల్ల బాలరాజు వారి కుటుంబానిక వారి చిన్ననాటి స్నేహితులు ఎస్ఎస్ సి బ్యాచ్ 1996 -97మిత్రులు మంగళవారం రూ.53,600 ల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆర్థిక సహాయం చేసిన వారిలో మన్నే కరుణాకర్ రెడ్డి పదివేలు ,వారాల రామకృష్ణారెడ్డి పదివేలు ,ఒంటెద్దు భాగ్యలక్ష్మి 5000 లు ,మొద్దు రామ్ రెడ్డి 5000 లు, నూనె యాదగిరి 5000లు ,పుట్ట పర్తిని శేఖర్ మూడు వేలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నూనె యాదగిరి ,ఎడ్ల లింగస్వామి ,కరగల కుమార్ ,మూటపురం రవి ,నల్ల మహేందర్ పాల్గొన్నారు.

## డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్నూతన కమిటీ ఎన్నిక

**ఆలేరు, మేజర్ న్యూస్:**



ఆలేరు పట్టణంలో లైట్ మోటార్ వెహికల్స్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ ఎన్నికలు శనివారం రోజున ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో డ్రైవర్స్ విభాగం , ఓనర్స్ విభాగాలకు వేర్వేరు కమిటీలు ఏర్పాటయ్యాయి. యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించారు. డ్రైవర్స్ విభాగంలో అధ్యక్షుడిగా ముత్యం రామచందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కౌరవ అధ్యక్షులుగా గోరంట్ల రాజు,నీలంపల్లి భాస్కర్,ఉపాధ్యక్షుడిగా గౌడ అశోక్,ప్రధాన కార్యదర్శిగా పోతు ప్రవీణ్,కోశాధికారిగా దొంతుల రాము,ప్రచార కార్యదర్శిగా కోట ప్రదీప్, సంచాలకుడిగా ఆలేటి సతీష్ ఎన్నికయ్యారు. కొత్త కమిటీ సభ్యులు డ్రైవర్ల సమస్యలను పరిష్కరించడానికి కట్టుబడి పని చేస్తామని తెలిపారు. ఓనర్స్ విభాగంలో అధ్యక్షుడిగా ఎండి మక్బుల్, ఉపాధ్యక్షుడిగా చక్క రాజు,ప్రధాన కార్యదర్శిగా దంతుల ఎలేష్,కోశాధికారిగా యాట కిషోర్,ప్రచార కార్యదర్శిగా నాగరాజు దాసరి,గౌరవ అధ్యక్షులుగా రామచంద్రారెడ్డి,ఆర్.గణేష్ ఎన్నిక య్యారు. ఎన్నికల అనంతరం కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ డ్రైవర్స్,ఓనర్స్ సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తాం అని,యూనియన్ ఐక్యతతో ముందుకు సాగి అందరి అభివృద్ధి కోసం పనిచేస్తాం అని అన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:**



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో గల మార్కెట్ యార్డ్ నందు ఐకెపి కేంద్రము ను స్థానిక తహసిల్దార్ సురిగి సైదులుగౌడ్, నేరేడుచర్ల సహకార సంఘం చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి కలిసి ప్రారంభించారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు కొణతం చిన్న వెంకట్ రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, బెల్లంకొండ నరసింహ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కలిసి ప్రారంభించారు. రైతులు ఇకపై దళారులతో ఇబ్బందులు లేకుండా, స్వచ్ఛందంగా ఐకెపి సెంటర్లోనే తమ ధాన్యాన్ని అమ్ముకోవచ్చు అని అన్నారు రైతులు పండించిన పంటలను ప్రభుత్వంనేరుగా కొనుగోలు చేస్తుంది. దీనివల్ల రైతులకు సరైన ధర, పారదర్శక లావాదేవీలు లభిస్తాయి అని తెలిపారు గ్రామీణ స్థాయిలో ఇలాంటి ఐకెపి సెంటర్లు రైతులకు భరోసా కల్పిస్తాయని అన్నారు. రైతులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని, పండించిన పంటను విక్రయించాలన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**రామన్నపేట, మేజర్ న్యూస్:**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు, వైద్యాధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. అనధికారికంగా విధులకు హాజరు కాని వారిపై కఠిన చర్యలు తప్పవని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. మంగళవారం రామన్నపేట ఏరియా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేశారు.అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. మంగళవారం ఎంత మంది సిబ్బందిది విధులకు హాజరు అయ్యారని రిజిస్టర్ ను పరిశీలించారు.విధులకుఅనధికార గైర్హాజర్ అయిన ఆయుర్వేదిక్ డాక్టర్ ను సస్పెండ్ చేస్తూ మిగతా వైద్యులకు షోకాస్ నోటీ సులు జారీ చేనున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు మొత్తం తిరిగారు. వార్డులను, పరిసరాలను, ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.వైద్యులు అందరూ రోజు విధులకు హాజరు కావాలని నిర్లక్ష్యంగా వహిస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరిం చారు.ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. వారి యోగక్షే మాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వైద్యులు మంచిగా వైద్యం అందిస్తు న్నారా, సిబ్బంది ఏమైనా ఇబ్బంది పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణలో వర్షం నీరు నిలువ ఉండడంతో నీరు బయటకు వెళ్లేలా మార్గం ఏర్పాటు చేయాలని తహసీల్దార్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ చిన్ను నాయక్, తాసిల్దార్ లాల్ బహదూర్, వైద్యులు శ్రీనివాస్, వరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల విద్యార్థులకు టై బెల్ట్ పంపిణీ

**ఆత్మకూరు (ఎం), మేజర్ న్యూస్:**




మండలం తుక్కాపూరం గ్రామంలో మంగళవారం ఎంపిపిఎస్ పాఠశాల తుక్కాపురంలో స్థానిక విద్యార్థి తండ్రి గడ్డం నరేందర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై,బెల్టులు ఐడి కార్డులు బహుకరణ చేయడం జరిగింది పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్.స్వామి మాట్లాడుతూ నరేందర్ పాఠశాల విద్యార్థులకు టైం,బెల్ట్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలి యజేయడం జరిగింది.అదేవిధంగా గ్రామంలో ఉన్న విద్యాభిమానులు, ప్రజాప్రతినిధులు యువజనసంఘం నాయకులు,ఇంకా దాతలు ఎవరైనా ముందుకు వచ్చి ప్రతి ఒక్కరు పాఠశాల అభివృద్ధిలో కలిసి రావాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు స్వామి,ఏఏపీస్ చైర్మన్ రామనర్సమ్మ, ఉపాధ్యాయులు శోభరాణి,అంగన్‌వాడీ టీచర్ సువర్ణ,మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు అంకిత భావంతో పనిచేస్తే సమాజంలో గుర్తింపు

**తుర్కపల్లి, మేజర్ న్యూస్ః**



అధికారులు అంకిత భావంతో పని చేసినప్పుడే సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని,అన్ని దానాల కన్నా రక్త దానం చాలా గొప్పదని,రక్త దానాలు చేసి, ప్రాణాలు కాపాడవచ్చు అని, తుర్కపల్లి ఎస్ఐ మహమ్మద్ తక్కుయేద్దీన్ అన్నారు. మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, తుర్కపల్లి పోలీస్ స్టేషన్ మండల ప్రాంతంలో రాంపూర్ మోడల్ స్కూల్‌లో వ్యాస రచన పోటీ, సైకిల్ ర్యాలీ,రక్తదాన శిబిరం,సిబ్బంది భాగస్వామ్య కార్యకలాపాలు, బైక్ ర్యాలీ తో పాటు గ్రామాలను సందర్శించి వారి అవసరాలను అర్థం చేసుకోవడం వంటి వివిధ కార్యక్రమాలను నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన ధైర్యవంతులైన పోలీసు అధికారులకు గౌరవపూర్వక నివాళులర్పించారు.పోలీసు మిత్రులు తమ విధుల్లో క్రమశిక్షణ, అంకితభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లతీఫ్, సిబ్బందిపాల్గొన్నారు.

## వర్షాల కారణంగా రైతులు ఆందోళన చెందవద్దు

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

### తేమ శాతం మిషన్ సీజ్ చేసిన జిల్లా కలెక్టర్

**రామన్నపేట,మేజర్ న్యూస్:**



మార్కెట్ యార్డుకు రైతులు తెచ్చిన ధాన్యంవర్షానికి తడిసినాఎలాంటి ఆందోళన చెందవద్దని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు భరోసా ఇచ్చారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందికలగకుండ మౌళిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు ఎవ్వరు కూడా అధైర్యం చెందవద్దని వాతావరణం అనుకూలించే వరకు ధాన్యం చుట్టూ టార్పాలిన్లు, మడిగెలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. షెడ్ల మీద నుండి వర్షం నీరు కారడం వలన ధాన్యం కొట్టుకుపోతోందని రైతులు కోరడంతో వెంటనే డోర్ లు నిర్మించాలని మార్కెట్ యార్డు అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. మార్కెట్ యార్డు మొత్తం తిరిగి పరిశీలించారు. ధాన్యం కుప్పలు ఆరబోయడానికి కాంక్రీట్ సరిగా వేయక గుంతలుగా ఉన్నందున కాంక్రీట్ మధ్యలో గుంతలు పడి ఖాళీగా ఉన్న ప్రదేశంలో మొరం పోసి లెవల్ చేయాలని సూచించారు. మార్కెట్ యార్డులో కరెంటులో లెవల్ లైన్ ప్రమాదకరంగా ఉందని, లారీలు వచ్చి పోయేందుకు ఇబ్బంది కలగకుండా వెంటనే లైన్ మార్చి పెద్దగా ఉన్న కొత్త పోల్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ ఎస్సీకి ఆదేశాలు జారీ చేశారు. తేమ శాతం చూసే పాత మాయిచ్చేర్ మిషన్ లో తేమ శాతం ఎక్కువగా చూపించడంతో దానిని సీజ్ చేసి ఇంకో మాయిచ్చేర్ మిషన్ తెప్పించి చెక్ చేసి తేమ శాతం చెక్ చేసి ఉపయోగించాలన్నారు. మార్కెట్ లో ఉన్న ధాన్యం వెంటనే తేమ శాతం చెక్ చేసి వెంటనే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.

## పసుపు కుంకుమలు, పూలతో గంగమ్మ తల్లికి ఆహ్వానం

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**



పట్టణ కేంద్రంలో ఊర చెరువులోకి వరద నీరు భారీగా ప్రవహిస్తున్నందున వేళ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పుర ప్రముఖులు మంగళవారం సందర్శించి హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గంగమ్మ తల్లికి పసుపు కుంకుమలతో పూలు కొబ్బరికాయలతో ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు సుర్వి నరసింహ, పట్టణ సీనియర్ నాయకులు బత్తుల విప్లవ కుమార్ గౌడ్, అనమొని గోవిందరాజ్, మాజీ కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి బాబా షరీఫ్ సందగళ్ల విజయ-సతీష్,బాబా షరీఫ్, బొడిగే అరుణ-బాలకృష్ణ, కామిశెట్టి శైలజ-భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ పాక చిరంజీవి, వర్కాల రాము గౌడ్, యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పెద్దగొని రమేష్ గౌడ్,పస్తం గంగారాం, రవి,మల్లేష్,లింగస్వామి, శ్రీశైలం, అంజయ్య, గోపి పాల్గొన్నారు.

## జాతీయ సేవా పురస్కారం అవార్డు అందుకున్న టీజీ లింగం గౌడ్

**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్ :**




నార్కెట్ పల్లి మండలానికి కేంద్రానికి చెందిన నేస్తంస్వచ్ఛంద సేవా వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ టి.జి లింగం గౌడ్ కు మంగళవారం నాడు రత్నాపూరస్కార్ అవార్డులు తెలంగాణ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదన చారి. దైవఘ్యాని శర్మ రాజయోగి. చిక్క దేవి దాసు. సమక్షంలో రత్న పురస్కార్ అవార్డులు అందజేశారు ఇప్పటివరకు కాలిఫోర్నియా యూనివర్సిటీ నుంచి ఎం ఎస్ డబ్ల్యూలో మాస్టర్ సోషల్ వర్క్ లో పిహెచ్డి డాక్టరేట్ అవార్డును అందజేశారు అంతే కాకుండా ఇప్పటివరకు 370 రాష్ట్రీయ జాతీయ పురస్కారాలు అందుకున్నారు.

## నూతన ఎంపీడీవో గా భీమ్ సింగ్

**నాగారం, మేజర్ న్యూస్ః**

నాగారం మండల నూతన ఎంపీడీవోగా భీమ్ సింగ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.ఆయన గతంలో తిరు మలగిరి మండలంఎంపీవోగావిధులు నిర్వహించి బదిలీపై నాగారం ఇంచార్జ్ ఎంపీడీఓ గా వచ్చారు. ఇక్కడ పనిచేసిన మా రయ్య హైదరాబాదు కు బదిలీ పై వెళ్ళారు.



## పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోఎస్సై కే .భాస్కర్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో పోచంపల్లి పట్టణంలో విద్యార్థులు మరియు స్థానిక యువతతో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అమరవీరులకు ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు,యాదగిరి కానిస్టేబుల్నరేష్,సాయికుమార్, షరీఫ్,సరస్వతి, సోనీ, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.